సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 25 డిసెంబర్ 2023 : పేజీలు 9

# నగర పోలీస్ కమిషనరేట్ విస్తరణ

## శాంతిభద్రతల పరిరక్షణలో....నేరాల నివారణలో నగర పోలీస్ కమిషనరేట్ విభాగం

### శ్రీనివాసరెడ్డి, నగర పోలీస్ కమిషనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పునః అవతరణలో భాగంగా ప్రస్తుతం నగర పోలీస్ కమీషనరేట్ విభాగం ఏడు జోన్లు,28 డివిజన్లు,71 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు,31ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతో పాటు ఉమెన్స్ సేఫ్టీ వింగ్,ఐ.టి.సెల్,సైబర్ క్రైమ్స్ విభాగాలతో నగర పోలీస్ కమీషనరేట్ విస్తరించ బడింది. 2023 సంవత్సరంలో నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పలు నూతన పోలీస్ స్టేషన్ల భవనాలకు ప్రారంభోత్సవాలు,డి.సి.పి. కార్యాలయా లను నిర్మించారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్.సి.ఎస్.సి.)పోలీస్ విభాగంలో అదనంగా మరో రెండు విభాగాలు అయిన హైదరాబాద్ యాన్యువల్ సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ (హెచ్.ఏ.సి.కె.),షి ట్రింప్స్ త్రో రెస్‌పెక్ట్,ఈక్వాలిటీ అండ్ ఏంపవర్‌మెంట్ (ఎస్.టి.ఆర్.ఈ.ఈ.)లకు పచ్చజెండా ఊపి,నేరాల నివారణలో నిందితులను అరెస్టు చేయడంలో మిగతా 2లో

# రక్తదానం ఎందరికో ప్రాణదానం

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతులు చేసే రక్తదానం ఎంతో మందికి ప్రాణదానంతో సమానం అని అన్నిటికంటే గొప్పదానం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పిలువునిచ్చారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని శ్రీకృష్ణ గార్డెన్స్ లో గిలిగింతలు గ్రూప్ వారి ఆధ్వర్యంలో తల సేమియా బాధిత చిన్నారుల కోసం నిర్వహించిన ఎనిమిదవ రక్తదాన శిబిరాన్ని మిగతా 2లో

# ఉచిత కుట్టు మెషిన్‌ల పంపిణీ



కాప్రా,మేజర్ న్యూస్ : రైస్ సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సాయిరాం నగర్ కాప్రా మున్సిపాలిటీలో గత మూడు నెలలుగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. శిక్షణ తీసుకున్న 30 మహిళలందరికీ ఉచిత కుట్టు మిషన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ,రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఫౌండర్ మొగుళ్ళ అమరేందర్ గౌడ్ ,నరేష్ కుమార్ రెడ్డి , సాయిరాం నగర్ కాలనీ ప్రతినిధులు అశోక్ గౌడ్ , అబ్రహం, మాజీ వార్డ్ మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్ గజేందర్ , గోగారావ్, నవీన్, పాపిరెడ్డి, కుమార్,రుక్కయ్య, రంగు వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సౌజన్య కుట్టుమిషన్ మిషన్ శిక్షకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ తను నేర్చుకున్న శిక్షణతో, ఉపాధి పెంచుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, ప్రతి మహిళ తన కాళ్లమీద తాను నిలబడాలని, ప్రతి ఒక్కరూ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని కోరారు. అదేవిధంగా రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేర్చుకున్న టువంటి మహిళలందరూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా నిలబడాలని, కుట్టు శిక్షణ లో ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చు కొని మరింత అభివృాఎద్ధి చెందాలని ,మీయొక్క పిల్లలకు చక్కటి విద్య అందించి, మంచి భవిష్యత్తు అందజేయాలని కోరారు. మిగతా 2లో

## వైశ్యులందరినీ ఒక్కతాటిపైకి

# తీసుకురావడమే లక్ష్యం

- ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి ముందుంటాం
- రాజకీయాల్లో సముచిత స్థానానికి చేరుకోవాలి
- అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వహాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ముషీరాబాద్ వాసవి హాస్టల్లో క్యాలెండర్ ఆవిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా వైశ్యులందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడమే అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని అంతర్జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆదివారం ముషీరాబాద్ వాసవి హాస్టల్లో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విభాగం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోని పేద వైశ్యులను ఆదుకోవడానికి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముందుంటామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 16 కోట్ల మంది వైశ్యులందరినీ ఒక్క తాటిపై తీసుకువస్తామన్నారు. మిగతా 2లో

# నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

## కేపీ వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద హామీ ఇచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నాపై అభిమానంతో ఇంతటి అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి, నాయకులకు, కార్యకర్తలకు, సంక్షేమ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రక్తదానం ఎందరికో ప్రాణదానం




**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తల సేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ఈ రక్తదాన శిబిరం వారికి ప్రాణదానంగా నిలుస్తుందన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేయడం ద్వారా నూతన ఉత్తేజంతో నవ యవ్వనంతో శారీరకంగా దృఎడత్వంగా ఉంటారన్నారు. ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరంలో దాదావు 178 మంది రక్తదానం చేయడం సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను తెలియజేస్తుందన్నారు. అనంతరం ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించిన గిలిగింతలు గ్రూప్ ముఖ్య సభ్యులైన మిరియాల జగన్ మోహన్, సత్యం పెద్ద పాటి, రాణి రెడ్డి, మధుసూద, హిందూమతి, లతా సురేష్, వేమన, వేణు పబ్బ, సునీత, రాద హరి, లతా సురేష్, దుర్గాభాస్కర్, శ్రీనివాస్ రెడ్డిలను ఎమ్మెల్యే వివేకానంద అభినందించారు. సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి ఇక్కడికి వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఎమ్మెల్యే అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో గిలిగింతల గ్రూప్ సభ్యులు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ డివిజన్ల అధ్యక్షులు వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో బిసీల సమస్యలు పరిష్కరించాలంటూ దీపాదాస్ మున్షికి వినతి

హిమాయత్ నగర్ ,మేజర్న్యూస్ : తెలంగాణాలోని బిసీల సమస్యలను పరిష్కరించాలంటూ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ గా నియమితులైన దీపాదాస్ మున్షికి అఖిల భారత ఓబిసి హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఆళ్ళ రామకృాఎష్ణ ఢిల్లీలోని తన నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు.అనంతరం జాతీయ దళిత నేత జెరుపోతుల పరుశరాంలతో కలసి వూల బొకేను అందజేసి శాలువతో సత్కరించచారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. గత పది ఏండ్లుగా బీఆర్ఎస్ పాలనలో బీసీలు మోసపోయారని తెలిపారు. దేశంలోని ఎస్సీలు,ఎస్టీలు,ఓబీసి ,మైనారిటీల సామాజిక,ఆర్థిక, ఉపాధి,ఉద్యోగ పరిస్థితుల పై సమగ్ర పరిశీలనా నివేదికను ఆమేకు అందజేశారు.తెలంగాణాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26 బిసి కులాలను రాష్ట్ర బీసి జాబితానుండి తొలగించి విద్యార్థి,యువత,ఉపాధి, ఉద్యోగావకాశాల్లో తీవ్ర అన్యాయం చేసిందని వాపోయారు.తొలగించిన ఈ 26చ బీసి కులాలను తిరిగి బీసి జాబితాలో చేర్చుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిందని వివరించారు.ఇచ్చిన మాట ప్రకారం ఈ 26 బీసి కులాలను తిరిగి బీసి జాబితాలో వెంటనే చేర్చాలని అన్నారు.సామాజిక ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో కులం ఎంతో ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికి తెలంగాణాల రాష్ట్రంలో కుల గణన జరగక సమగ్రమైన కుల డేటా అందుబాటులో లేదని చెప్పారు.వెంటనే కుల గణన చేపట్టి సంపద,వనరులు ,విద్య వంటివాటిని తగు విధంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.దేశంలో కులగణన చేపట్టాలని కోరుతూ



తాను సుప్రీం కోర్టులో దావా వేసినా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు.కేంద్రం కులగణన చేపట్టలేమని కోర్టుకు తెలిపిందని అన్నారు.తెలంగాణలో గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలగించిన 26 బీసి కులాల పోరాట సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి విస్తృాఎతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డ ఆళ్ళ రామకృాఎష్ణను ఈసందర్భంగా దీపాదాస్ మున్షి అభినందించారు.

# జన విజ్ఞాన వేదిక వైద్య శిబిరానికి విశేష స్పందన

## జిల్లా అధ్యక్షులు పి.నాగరాజు

కాప్రా, మేజర్న్యూస్ :జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 98 వ మెడికల్ క్యాంపు విశేష స్పందన లభించిందని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు తెలిపారు. కాప్రా, మల్కాజ్గిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం బిపి షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపు ను శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్ చక్రిపురం క్రాస్ రోడ్ చక్రిపురంలో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్ పేషెంట్ కి పరీక్షలు నిర్వహించి, డాక్టర్ల సూచనల మేరకు మందులను పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో చక్రిపురం, కుషాయిగూడ, చెర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి తదితర ప్రాంతాల వారు పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ.. నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తూ




బిపి షుగర్ పేషెంట్లకు మందులను పంపిణీ చేస్తున్న కాప్రా, మల్కాజ్గిరి, కీసర మండల కమిటీల సభ్యులను, వాలంటీర్లను అభినందించారు. మళ్లీ కరోనా విజృాఎంభిస్తున్న వేళ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగర్ (హెల్త్ అడ్డా)ఎం.జయరాజ్, మనోహర్, మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ జీకే రెడ్డి, జెవివి నాయకులు సోమయ్య చారి, శేష, వెంకటరమణ, వెంకట రామయ్య, నాగేశ్వరరావు, జెన్నీ షా, శివ శంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, ప్రభాకర్, శివప్రసాద్, ఎం.ఎల్.చౌదరి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మెషిన్‌ల పంపిణీ

**మొదటి పేజి తరువాయి**

:సంస్థ నిర్వాహకులు మొగుళ్ళ అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ మా ఈ రైస్ సంస్థను 2009 లో ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో మరియు పేద ప్రజలు నివసిస్తున్న అటువంటి పట్టణాలలో విద్య, జీవనోపాదులు, వ్యవసాయం మరియు వైద్యం , ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని అంతేకాకుండా 490 మందికి కుట్టు మిషన్లు అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు మాట్లాడుతూ మాకు అందించినటువంటి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా నిలబడగల మని, మా సొంత కాళ్ళ మీద మేము నిలబడతామని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ స్వచ్ఛంద సంస్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారికి కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు

# నగర పోలీస్ కమిషనరేట్ విస్తరణ

**మొదటి పేజి తరువాయి** :తమవంతు విధులు నిర్వహిస్తున్నారు. 2023నవంబరు నెల ముగింపులో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఏన్నికలను,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను,రాష్ట్ర ఏన్నికల కమీషన్ ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలుచేసి,హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో అసెంబ్లీ ఏన్నికలను ఎంతో ప్రశాంతంగా నిర్వహించి,ప్రజాస్వామ్యానికి పెద్దపీఠం వేయడంలో నగర పోలీసులు తమవంతు కీలక పాత్రను పోషించారు.

# వైశ్యులందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :** వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, సేవాపరంగా దేశంలో వైశ్యులందరినీ రాజకీయంగా ముందుకు తీసుకురావడానికి, అన్ని పార్టీలలో సముచిత స్థానం కల్పించడానికి ఐవీఎఫ్ ముందుంటుందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరవున పేద ఆర్యవైశ్యుల కోసం ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. అనంతరం గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ 33 జిల్లాల్లో పేద వైశ్యులకు చదువుకోవడానికి ఆర్థికంగా ఎదగడానికి ఐవీఎఫ్ ముందు ఉంటుందన్నారు. ముషీరాబాద్ వైశ్య హాస్టల్లో పేద వైశ్య స్టూడెంట్స్ కోసం చదువులో మెరిట్ స్టూడెంట్స్ కోసం ఫ్రీ అకామిడేషన్ ఫ్రీ ఫుడ్ తో వైశ్య హాస్టల్ లో చేర్చుకుంటున్నామని తెలిపారు. మహిళా అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైభవంగా నూతన సంవత్సర వేడుకలు, తాంబూలా కార్యక్రమం, ఆటలు పాటలతో మహిళామణులు అందరినీ సంతోషపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ కేంద్ర కమిటీ సభ్యులు, కక్కిరాల రమేష్, గట్టు మహేష్, పబ్బ చంద్రశేఖర్, లెఫ్టినంట్ కల్నల్ రమేష్, ముత్యాల సత్తయ్య, ఉప్పల స్వప్న, మిడిదొడ్డి శైలజ, యువజన సంఘం అధ్యక్షుడు కట్ట రవి, కటకం శ్రీనివాస్, కొడిపాక నారాయణ, ఉడుతా వురుషోత్తం, కాచం కృాఎష్ణమూర్తి, మేఘమాల, జయశ్రీ, సరిత, నరేష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, కోటేశ్వరరావు, వీరేందర్, నర్సింగరావు, దామోదర్ శెట్టి, శ్రీనివాస్, ఆంజనేయ స్వామి, సరావు సంతోష్, ఎల్.వి కుమార్, వివిధ జిల్లాల నుంచి మహిళా జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర కమిటీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సిద్ధార్థ అపార్ట్‌మెంట్ వాసులు



కాప్రా,మేజర్ న్యూస్ :రామంతపూర్ డివిజన్ సిద్ధార్థ అపార్ట్మెంట్ వాసులు ఆదివారం ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి తమ అపార్ట్మెంట్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది.దానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తమ దృాఎష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వరరావు , సిద్ధార్థ అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## అపర చాణక్యుడు పీవీ : సామాజిక సంఘ నాయకుడు



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అపర చాణక్యుడు , ప్రపంచ భాషల్లో ప్రవీణులు.భారత ఆర్థిక సంస్కారణల రూప శిల్పి, దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహ రావు 17వ వర్ధంతి,తెలుగు ప్రజలకే కాకుండా దేశ ప్రజలు విచారించ దగ్గ విషయం అని అరుంధతియ అనాధ వృాఎరులక సేవా సంఘం, ప్రముఖ సామాజిక వేత్త,వ్యస్థాపక అధ్యక్షులు,మాతంగి హనుమయ్య విచారం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, విదేశాంగ విధానంలో అనేక మార్పులు తీసుకు రావడమే కాకుండా, విధద దేశాలతో సత్ సంబంధాలు , భారత విధానం పయిన తనదయిన ముద్ర పి. వి వేశారని తెలీకమ్యూనికేషన్ రంగంలో విప్లవా త్మక సంస్కరణనలుతీసుకొచ్చారని నేడుప్రజలు వాడుతున్న సెల్ ఫోన్ లు పీవి చాలువేఅని హనుమయ్య కొనియాడారు. ఆ కాలంలో దేశంఎదుర్కంటున్న అనేక సమస్య నుండి బైటకి తీసుకొచ్చిన అపర చాణక్య నీతి ఆయన సొంతం అన్నారు. నేటి రాజకీయ నాయకులు పి. వి ని ఆదర్శంగా తీసుకోవాలని పిలువు నిచ్చారు.

## ఎన్జీఓస్ కాలనీలో ప్రవచన సప్తాహం కార్యక్రమం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం, దర్మాచార్య, హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానములు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీ లోని శ్రీ చంద్ర కళా వేదిక పై ఈ నెల 24 నుండి ప్రవచన సప్తాహము కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుండి 7.30గంటల వరకు జరిగే సప్తాహము కార్యక్రమాలలో భాగంగా ఈనెల 24న డా. నారుమంచి శ్రీ రామచంద్రమూర్తి చే సీతా కళ్యాణము, 25వ తేదీ సోమవారం సాయంత్రం గాజుల సత్యనారాయణమూర్తిచే సుందర కాండ, 26న మద్దిరాజు జనార్దన్‌రావుచే సంక్షేప రామాయణం, 27వ తేదీ బుధవారం వేముల రాజేశ్వర్‌రావుచే భక్త ప్రహ్లద, 28 గురువారం సుగ్గున శ్రీరాములు చే రుక్మిణీ కళ్యాణం, 29 శుక్రవారం చెరువు పినాకపాణి శర్మ చే పార్వతీ కళ్యాణం, 30 వతేదీ శనివారం రోజు డా. కుప్పా శ్రీనివాస శాస్త్రిచే లక్ష్మీ కళ్యాణం ప్రవచన కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు. భగవంతునిపై భక్తి కలిగిన వారిని భాగవతులంటారని, భక్తి అనగా భగవంతునికై ప్రేమ, ఏడు రోజులు పై ప్రవచనములను విని భగవంతుని కృపకు ప్రాతులు కావాలని వారు కోరారు. తెలంగాణ రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి సహకారంతో నిర్వహిస్తున్న ఈ ప్రవచన సప్తాహం కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మూర్తి, సుగ్గున శ్రీ రాములు విజ్ఞప్తి చేశారు.

## ౣయువత చరణ్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః స్వర్గీయ మాజీ ప్రధాని చరణ్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని భారత జాతీయ లోక్‌దళ్ (ఓంప్రకాష్ చౌతలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుళ్లూరి మాట్లాడుతూ రైతులకు మేలు చేసే కార్యక్రమాలతో ఆయన తనదైన శైలి చూపించారని, అందుకు గాను ఆయన జయంతి రోజును రైతు దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందని పుళ్లూరి వెంకటరాజేశ్వర్ రావు తెలిపారు.

# మహావీర్ హాస్పిటల్స్ అద్భుతం











హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన ఎన్‌జీవో భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) రికార్డు స్థాయిలో 13.72 లక్షల డయాలసిస్‌లను చేసింది. ఒక సోషల్ ఆర్గనైజేషన్ అయి ఉంది అత్యధిక డయాలసిస్‌లను నిర్వహించి మరో ప్రపంచ రికార్డును సృష్టించింది. ఇది 14 అక్టోబర్ 2021న ఒక మిలియన్(పది లక్షల) డయాలసిస్ మైలురాయిని దాటింది, ఇప్పుడు 13, 72,798కి చేరుకుంది. ఇతర విజయాలు 9,64, 154 ఎరిత్రోపోయిటిన్ ఇంజెక్షన్లు రాయితీలో ఇవ్వడం, ఐరన్ ఇంజెక్షన్లు 5,22,120, ఒకార్‌నిట్ ఇంజెక్షన్లు రాయితీలో ఇవ్వడం జరిగింది. ఈ 14-సంవత్సరాల ప్రయాణంలో 3,49,107 డయాలిసిస్ సేవలను తగ్గింపు ధరలలో చేసింది . ఇది ఇప్పటివరకు 6,986 మంది రోగులకు మద్దతు ఇచ్చింది. మందులతో 8,812 రోగులకు మద్దతు ఇచ్చింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లోని 24 డయాలసిస్ మెషీన్లను, కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్‌లోని 12 డయాలసిస్ మెషీన్లను అత్యాధునిక డయాలసిస్ మెషీన్లతో భర్తీ చేసింది. ఈ డయాలసిస్ మెషీన్లు రోగులకు సబ్సిడీ డయాలసిస్ కోసం ఉద్దేశించబడ్డాయి, కార్పొరేట్ ఆసుపత్రులలో రూ. 1200/- నుండి 3000/- వసూలు చేస్తే కేవలం రూ. 300/- మాత్రమే ఇక్కడ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త యంత్రాలను దాతలు విరాళంగా ఇచ్చారు. దాతలకు మొత్తం రూ.2.52 కోట్లు వీటి కోసం ఖర్చు చేశారు. జంట నగరాల్లోని 1300 మందికి పైగా రోగులకు ప్రతి నెలా ట్రస్ట్ డయాలసిస్ సేవలను అందిస్తుంది. నవంబర్ 2023 నాటికి, ట్రస్ట్ 1372798 డయాలసిస్ సెషన్లను చేసింది. రోగులకు 109 కోట్లకుపైగా ఆదా చేయబడింది.గత 14 ఏళ్లలో వివిధ మహావీర్ డయాలసిస్ సెంటర్లలో 215 డయాలిసిస్ యంత్రాలను ఏర్పాటు చేసింది.హైదరాబాద్‌లోని మాసాబ్‌టాంక్‌లోని మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఏసీ గార్డ్స్‌లో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో 36 యంత్రాల పునఃప్రతిష్ఠ చేశారు. ఈ కార్యక్రమంలో (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) ఛైర్మన్ పిసి పరాఖ్, మహావీర్ హాస్పిటల్ ఛైర్మన్ మహేందర్ రాంకా గౌరవ అతిథులు గౌతమ్ పోకర్ణ ఛైర్మన్ - పోకర్ణ గ్రూప్, శివ ప్రకాష్ బన్సల్ పరోపకారి పారిశ్రామికవేత్త, మహేందర్ చోరాడియా పరోపకారి పారిశ్రామికవేత్త కూడా పాల్గొన్నారు. పదహారు మంది ట్రస్టీలు గౌతమ్ చంద్ చోర్డియా, సతీష్ ఖివ్సరా, ఇందర్ చంద్ జైన్, రికాబ్ పరాక్, రాజేందర్ కుమార్ దుగూర్, స్వరూప్ చంద్ కొఠారి, అశోక్ కొఠారి, సునీల్ పహాడే, సురేష్ సురానా, వినోద్ కిమ్టీ, శాంతి భాయ్ షా, ప్రశాంత్ శ్రీమల్, హనుమాన్మల్ కుమార్ పట్నీ, సువీర్‌చంద్ కుమార్ పట్నీ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీసీ పరాఖ్ మాట్లాడుతూ రెండు డయాలసిస్ కేంద్రాలను అత్యాధునికంగా, సాంకేతికంగా అత్యాధునిక యంత్రాలతో నూతనంగా పునరుద్ధరించామన్నారు. మానవ జాతికి మూలస్తంభాలలో ఆరోగ్యం ఒకటి. ఒక సర్వే ప్రకారం, సరసమైన ఖర్చుతో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో బంగ్లాదేశ్, పాకిస్తాన్ కంటే మనం చాలా వెనుకబడి ఉన్నాము. హెల్త్‌కేర్ డెలివరీలో మూడు నమూనాలు ఉన్నాయి-ప్రభుత్వ, కార్పొరేట్, ట్రస్ట్ ఆసుపత్రులు మన లాంటివి, అని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు కొన్ని ఉన్నాయి. ఎల్లప్పుడూ వనరుల కొరత ఉంటుంది వాటికి . కార్పొరేషన్లు భరించలేనివి. లాభాపేక్ష లేని ట్రస్ట్ ఆసుపత్రులు మాత్రమే సరసమైన ధరల్లో ఉపయోగకరంగా ఉంటున్నాయి.గత 14 సంవత్సరాలుగా రూ. 300/-లకు డయాలసిస్ అందిస్తున్నామని పిసి పరాఖ్ తెలిపారు. ఖర్చులు పెరిగినా ధర మాత్రం పెంచలేదు అని ఆయన తెలిపారు. కిడ్నీ ఫెయిల్యూర్ మొత్తం కుటుంబాన్ని అప్పుల్లో పడేస్తుందని ట్రస్టీలలో ఒకరైన ఇంద్రచంద్ జైన్ అన్నారు. డయాలసిస్ అవసరమయ్యే కిడ్నీ రోగికి ప్రతి నెలా రూ. 50,000/- నుండి రూ. లక్ష వరకు చెల్లించాల్సి ఉంటుంది. కుటుంబ పోషణకు ఇది పెనుభారం. ఆరు డయాలసిస్ యంత్రాలతో ఆరుగురు రోగులతో మేము మా ప్రయాణాన్ని ప్రారంభించాము. మేము రోజుకు 600 డయాలసిస్లకు చేరుకున్నాము. సబ్సిడీ డయాలసిస్లతో పాటు, (బిఎంజెఆర్‌ఎఫ్‌టి) ఎరిత్రోపోయిటిన్, ఐరన్ సుక్రోజ్, లెవోకార్నిటైన్, డయాలసిస్ కిట్ల ఇంజెక్షన్లను కూడా అధిక రాయితీ ధరలకు అందిస్తుంది.2009లో నగరంలోని 16 మంది సారూప్య జైన మిత్రులచే స్థాపించబడిన ట్రస్ట్ కార్పొరేట్ ఆసుపత్రులలో రు. 14 సంవత్సరాల క్రితం ప్రారంభించబడినది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మాట్లాడే చాలా పెద్ద మానవతా సేవగా మారింది. ఇందులో 215 డయాలసిస్ మెషీన్లు ప్రతిరోజూ దాదాపు 600 డయాలసిస్ సెషన్లను నిర్వహిస్తున్నాయి.ఆలేరు జడ్చర్లలో రెండు మినహా హైదరాబాద్‌లోని 10 వేర్వేరు ప్రదేశాలలో మరియు 3 అసోసియేట్ ఆసుపత్రులలో ఈ సేవ అందించబడుతుంది. దీంతో రోగులపై ఆర్థిక భారం తగ్గింది. కులం, మతంతో సంబంధం లేకుండా సమాజంలోని ఆర్థికంగా బలహీనమైన సభ్యులకు సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి ట్రస్ట్ స్థాపించబడింది.

## “మౌంట్ హెర్మోన్ ప్రేయర్ హౌస్”లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్రిస్మస్ సందర్భంగా బోరబండ రాజ్‌నగర్‌లోని “మౌంట్ హెర్మోన్ ప్రేయర్ హౌస్” నందు పాస్టర్లు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నవీన్ యాదవ్, జిహెచ్ఎంసి జనరల్ సెక్రెటరీ బి. భవానీశంకర్‌లు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొదటిగా జరుపుకునే క్రిస్మస్ పండుగ అని, క్రిస్టియన్లు సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిందని తెలుపుతూ, నేడు చర్చిలలో నిర్వహించే ప్రార్థనల్లో భాగంగా ప్రజలందరి తరపున ప్రార్థనలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బోరబండ డివిజన్ ప్రెసిడెంట్ బి. అశోక్, వినాయక్‌రావునగర్ ప్రెసిడెంట్ కుమార్, రాజ్‌నగర్ ప్రెసిడెంట్ నర్సింహ, పిఎస్ కెఆర్ ఇస్సాక్, పిఎస్ డి. సురేశ్ బాబు, పిఎస్ జాన్ డేవిడ్, రవి ఆంథోని, ప్రవీణ్, లకాన్, రాకేష్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సగర క్షత్రియ వనభోజన కార్యక్రమం





గాజులరామారం మేజర్ న్యూస్ : 125- గాజులరామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ పెద్దమ్మ దేవాలయం వద్ద ఆదివారం సగర క్షత్రియ వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద, తెలంగాణ సగర ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి కుల సంఘాలకు ప్రభుత్వ భూములను కేటాయిస్తూ ఆత్మ గౌరవ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అంతక ముందు పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్, జిహెచ్ఎంసి అధ్యక్షులు రవి, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి వెంకట రాములు, దేవేందర్ నగర్ సగర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, మల్లికార్జున్, ఆంజనేయులు, సగర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన స్విగ్గీ డెలివరీ బాయ్ వివరాలను సేకరించిన కార్మిక శాఖ అధికారులు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్..- గత జనవరి 14వ తేదిన డెలివరీ చేయడానికి వెళ్లి కుక్కకాటును తప్పించుకొను క్రమంలో భవనంపై నుండి పడి మృతి చెందిన స్విగ్గీ డెలివరీ బాయ్ రిజ్వాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంలో భాగంగా రిజ్వాన్ కుటుంబ సభ్యుల వివరాలను కార్మక శాఖ అధికారులు సేకరించారు. ఆ శాఖ హైదరాబాద్ జాయింట్ కమీషనర్ శ్యాంసుందర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరాంనగర్‌లోని రిజ్వాన్ నివాసంలో ఆదివారం తండ్రి సిరాజ్‌ను కలిసి ఘటనపై వాకబు చేసి సంబంధిత పత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కమీషనర్ మాట్లాడుతూ స్విగ్గీ కార్మికులతో జరిగిన ఇన్‌ట్రాక్ట్ మీటింగ్‌లో రిజ్వాన్ ఘటనను తెలుసుకొని ఘటనపై పూర్తి వివరాలు సేకరించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశం మేరకు ఇక్కడకు రావడం జరిగింది. నివేదిక రూపొంధించి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. విలేకరులు అడిగిక ప్రశ్నకు సమాదానం ఇస్తు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వార ఆర్థిక సహాయం అందజేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు ప్రమీల , మాధురీ థెరిసా, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రజలకు సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కోలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం 12 డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల అభిమానుల పిలుపుమేర ఇందిరమ్మ కాలనీ పేస్టు 2లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కోలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు రాగలరని నేను పై అధికారులతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ఉంటుందని రేషన్ కార్డ్స్, పెన్షన్స్, మహాలక్ష్మి పథకం ఇవన్నీ త్వరలో అందుబాటులోకి వస్తున్నాయని తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ హిల్స్ బాలాజీ నగర్ కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ :మీర్ పేట్ కాలనీ కి చెందిన శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాయకులు జంపాల్ రెడ్డి ,విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రులకు ఆత్మీయ సత్కారం

## బాల్య మిత్రులకు అభినందన



హైదరాబాద్ మేజర్ న్యూస్: బాల్య స్నేహం విడదీయరాని బంధమనీ ఎన్నాళ్లయినా ఎన్నేళ్లయినా ఆరోజులు మరువురానివనీ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ పూర్వ విద్యార్థులు మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. హైదరాబాద్ బేగంపేట్లోని లైఫ్స్టైయిల్ బిల్డింగ్ టెన్ డౌనింగ్ స్ట్రీట్ హాల్లో పూర్వవిద్యార్థుల అభినందన సభ జరిగింది. హైదరాబాద్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సాయిప్రసాద్రెడ్డిని బాల్య మిత్రులు అభినందించారు. ఈ సమావేశంలో ఇండస్ట్రియలిస్టు కళ్యాణ్ చక్రవర్తి, గద్వాల బాబిరెడ్డి, జయంత్, ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ విజయ్, ప్రముఖ న్యాయవాదులు, పారిశ్రామిక వేత్తలు, విశ్రాంత సైనిక అధికారులు, ఉన్నతోద్యోగులు పాల్గొని తమ చిన్న నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు



హైదరాబాద్ మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని ప్రముఖ ఆంకాలజిస్టు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. నోరి దత్తాత్రేయుడు అమెరికాలోని మెమోరియల్ స్లోన్ కేటరింగ్ ఆసుపత్రిలో క్యాన్సర్ విభాగానికి అధికారిగా పనిచేస్తున్నారు. వైద్యరంగంలో సంస్కరణలకు తనవైపు నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామన్నారు నోరి దత్తాత్రేయుడు.

## శివశక్తి నగర్ కాలనీ ఆర్చ్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని శివశక్తి నగర్ వాసులు ఏర్పాటు చేసుకున్న కాలనీ ఆర్చ్ ను ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు అందరూ కలిసికట్టుగా ఉంటూ, అభివృద్ధిలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు గంగాని శ్రీను, ఎర్రవెల్లి సత్యనారాయణ, వెంకటేష్, కాలనీ అధ్యక్షుడు ఎర్ర శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆంజనేయులు, ప్రకాష్, వుల్లయ్య, ఉపేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

## మరణించినా ఆగని సహాయం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : బాధిత కుమారుడు విజయ్ చంద్ర కి 2 లక్షల రూపాయల చెక్కు అందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిలింగోజిగూడా డివిజన్ కు చెందిన నాగేశ్వరరావు గుండెకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో హాస్పిటల్ నందు చేరిక కావడం జరిగింది.చికిత్స అనంతరం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ కావడం జరిగింది.కొన్ని రోజుల తర్వాత వారు మరణించడం జరిగింది.అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు అయిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2 లక్షల రూపాయలు చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృాఎద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఛాతిరి మధుసాగర్,తిలక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల పాతదారులను పునరుద్ధరించాలి

## - టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి

బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని గల ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల పాతదారు లను పునరుద్ధరించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ దామోదర రాజనర్సింహ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు.పాఠశాలకు వెళ్లే దారులన్నీ నిమ్స్ ఎక్స్టెన్షన్ పేరిట మూసి వేయడం వల్ల చుట్టుపక్కల బస్తీలలోంచి విద్యార్థులు నిమ్స్ పార్కింగ్ లోంచి దారి ఇస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలియజేశారని అన్నారు. కానీ విద్యార్థులు అక్కడి నుండి రావడానికి వీలు లేకుండా రోగులకు సంబంధించిన వ్యర్థాలను ఆ ప్రాంతంలో వేస్తారు కావున అక్కడినుండి వస్తే పిల్లలు అనారోగ్యం పాలు అవడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. కావున ఈ యొక్క విద్యా సంవత్సరం పూర్తి యగు వరకు పాతదారులను, పునరుద్ధరించాలని కోరారు.



లేనియెడల ఇతర చోట నుండి పాఠశాలకు వెళ్లి వచ్చుటకు ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయగలరని కోరారు.

# శ్రీ మల్లికార్జున భక్త సమాజం సభ్యుల శివ మహా దీక్ష పూర్తి

▶▶ ఆదివారం శ్రీ శైలం యాత్రకు బయలు దేరిన భక్తులు

▶▶ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత : ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదైవ సిన్నిధిలో ఆధ్యాత్మిక చింతన ద్వారా శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందని, భగవంతుడు పరమ శివుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ భక్తుడు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆకాంక్షించారు. పరమ శివుని కొలుస్తు 41 రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వంద మంది శివ భక్తులం శ్రీ శైలం యాత్రకు బయలుదేరామని ఆయన తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్ శివాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో 41 రోజులు శివ మహా దీక్ష పూర్తి చేసి శివ భక్తుడు, గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వాములందరు ఇరుముడి కట్టుకొని ఆదివారం శ్రీ శైలం యాత్రకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన రావాలని తద్వారా శారీరక, మానసిక ప్రశాంతత చేకూరు తుం దన్నారు. సమాజ హితం కోరుతు శాంతి సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం కోసం శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శివ దీక్ష ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.



## నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం : జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతిఒక్క బస్తి,కాలనీలలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఆదివారం మియపూర్ డివిజన్ పరిధిలోని బికే ఎనక్లేవ్,ప్రజయ్ షెల్టర్స్,రెడ్డీస్ ఎనక్లేవ్,సాయి నగర్,జన చైతన్య కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న అభివృాద్ధి పనులు మరియు సుభాష్ నగర్ బస్తీలో ఉన్న ఇల్లు,రోడ్ల సమస్యలను డివిజన్ నాయకులు,కాలనీ సభ్యులతో కలిసి కాలనీలో ఉన్న పనులను పరిశీలించారు.నియోజకవర్గంలోని ప్రతి డివిజన్,కాలనీ/బస్తీలను ఆదర్శ వంతమైన సుందరంగా తీర్చిదిదేలా,అందరి సమిష్టి కృాఎషితో అభివృాఎద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్,సాంబశివరావు,నాగేశ్వరరావు,జివి రెడ్డి,నడిమిట్టి కృాష్ణ సత్తి రెడ్డి, పాపి రెడ్డి,పత్రాప్ రెడ్డి,కృాఎష్ణ గౌడ్,ఎం.సి రెడ్డి,రాజేందర్ రెడ్డి, లక్ష్మణ్,శ్రీకాంత్ రెడ్డి,తిరుపతి,రామచందర్, దనుంజయ్,శ్రీరాములు, వెంక టేశ్వరలు, మధు సూదన్ రెడ్డి,రాజు,విష్ణువర్ధన్,గోపాల్ కృాఎష్ణ,శివ రెడ్డి,రమి రెడ్డి,రణపత్రాప్ రెడ్డి, శివ ప్రసాద్,మహేష్,హనుమంత, సుమంత్,వినయ్,గౌతమ్, కమల్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ హాస్పిటల్ ఏడో వార్షికోత్సవ వేడుకలు

## - ఎమ్మెల్యే లాస్యనందిత






సికింద్రాబాద్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బోయిన్ పల్లి వీఆర్ హాస్పిటల్ ఏడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే లాస్యనందిత ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. రోగులందరికీ మెరుగైన వైద్యచికిత్స అందించి, మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు. వీఆర్ హాస్పిటల్ కు భవిష్యత్తులో మరింత గుర్తింపు రావాలని ఎమ్మెల్యే లాస్యనందిత ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, ఆరోవార్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 1992-93 ఎస్.ఎస్.సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కూనూరు లో 1992-93 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బోధన చేసిన ప్రిన్సిపాల్ వెంకేష్, ఉపాధ్యాయులు దేవేందర్, సుధాకర్ రావు, ఎల్లయ్య, నరసింహారెడ్డి, రవి లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాల తర్వాత ఒక దగ్గర సమావేశం కావడం ఒకరి జ్ఞాపకాలు మరొకరు పంచు కునేందుకు ఒక మంచి అవకాశం కలిగిందన్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు తాము చదుకున్న పాఠశాల అభివృాఎద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా దూర ప్రాంతాలలో ఉన్న మిత్రులంతా ఒక్క చోట చేరి జ్ఞాపకాలను పంచుకున్నారు. తల్లిదండ్రులు మనకు జన్మని ప్రసాదిస్తే విద్యా బుద్దులు నేర్పి గురువులు సంఘంలో గుర్తింపు ఇస్తారని న్నారు. ఇక్కడ విద్య బుద్ధులు నేర్చుకున్న అనంతరం ఈ స్ఫూాఎతి తోనే రాబోయే తరాలకు అందించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సుమారు 100 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం 6,7,8 క్లాస్ విద్యార్థి విద్యార్థులకు స్పోర్ట్స్ సంబంధించిన డ్రెస్ లు పాఠశాలకు అందజేశారు.

## రూ.10 లక్షల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలి

-బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టీఆర్ చందర్ డిమాండ్



-పేదలందరికీ 10 లక్షల వరకు సీఎం రిలీఫ్

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః సీఎం రిలీఫ్ ఫండ్ వెంటనే మంజూరు చేయాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి ఆర్ చందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లక్ష రూపాయలు కట్టలేక ప్రవేట్ హాస్పిటల్లో రోజుకు నలుగురు చనిపోతున్నాయని తెలిపారు. బీసీ బంధువు, దళిత పథకాలు కాదు ముఖ్యంగా సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేసి పేదవారిని వాళ్ళని ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు టీఆర్ చందర్, సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

## కుషాయిగూడ ముదిరాజ్ సంఘం నూతన క్యాలెండర్‌ను బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ



కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ని ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్లలో కుషాయిగూడ ముదిరాజ్ సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు పలికి గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎన్నికలలో సంఘానికి ఇచ్చిన హామీ అయినా ముదిరాజ్ భవన నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని సంఘం నాయకులకు హామీని ఇచ్చారు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ మరియు సంఘం సభ్యులు బండి నర్సింగరావు, అమర్నాథ్, శ్యామ్ రావు, జక్కుల ప్రేమ్, కొల్కురి శ్రీకాంత్, చాగంటి రవి, శ్రీమతి జక్కుల కావ్య కొలిపాక కనకయ్య, రెడ్డబోయిన రాజు, సార ప్రశాంత్, పిట్టల భరత్, కూర యాదగిరి, చింతల శేఖర్, పడసనబోయిన వెంకటేష్, సల్లోని పల్లె సాయికిరణ్, దొంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా కమిటీ అభినందనల వెల్లువ

కాప్రా, మేజర్‌న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డి కి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే) మేడ్చల్ జిల్లా కమిటీ నాయకులు అభినందనలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజ్ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డిల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి శాలువా పుష్పగుచ్చంతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తోడ్పాటును అందించాలని బండారి లక్ష్మారెడ్డికి విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన ఎల్లవేళలా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోతే వెంకట్ రామ్ రెడ్డి, యూనియన్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, సీరా శ్రీనివాస్, టిడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ఆరోగ్య కమిటీ కన్వీనర్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## చిక్కడపల్లి పి.ఎస్. క్రైమ్ నెం.215/2018 అండర్ /సెక్షన్ 307 కేసులో నిందితుడికి 10ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఓ కేసు విషయంలో నిందితుడికి నాంపల్లి క్రిమినల్ కోర్టు 10ఏళ్ళ జైలు శిక్షను విధించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....చిక్కడపల్లిలోని ఎం.సి.హెచ్.మార్కెట్ ప్రాంతంలో పూల వ్యాపారం నిర్వహించే రేగులా సాయి (23)మీద స్థానిక పోలీసులు క్రైమ్ నెం.215/2018 యు/ఎస్ 307 ఐ.పి.ఇ.కేసులో రేగుల సాయి అనే నిందితుడికి 10సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రెండు వేల రూపాయల జుర్మానాను విధిస్తూ నాంపల్లి క్రిమికల్ కోర్టు గౌరవ రెండవ అడిషనల్ సెషన్ జడ్జి వినోద్‌కుమార్‌గారు తగిన తీర్పు ఇచ్చారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుభాన్ జావీద్ వాదించారు. ఈ కేసును చిక్కడపల్లి పి.ఎస్.లో ఎస్.ఐ.గా పనిచేసిన బాలరాజు తగిన విచారణ చేపట్టగా,నిందితుడికి శిక్ష పడటంలో ముషీరాబాద్ పి.ఎస్.లో ఏ.ఎస్.ఐ. వి.మోహన్‌రావు,చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ మాజీ ఏ.ఎస్.ఐ.భాగేందర్ సింగ్,సమ్మన్స్ హోంగార్డ్ వెంకటేష్‌కూడా బాగా పనిచేశారని,నిందితుడికి తగిన శిక్ష పడడంలో ఎంతో చక్కగా తమకు అప్పగించిన విధులను నిర్వహించినందుకు , చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య వారందరిని ప్రత్యేకంగా అభినందించారు.

## క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాంసింగ్‌పురా సత్యనారాయణనగర్ కాలనీ మోహినీ ఫంక్షన్‌హాల్ సమీపంలోగల క్రీస్తు జ్యోతి రక్షణా మందిరంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్,కార్వాన్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్.పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిష్టియన్ సోదర,సోదరిమణులతోకల్సి ప్రత్యేకంగా కేక్‌కను కట్‌చేసి,వారికి కేక్‌ను తినిపించి,క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. సీనియర్ నేత తూంకుంట అరుణకుమార్,సాయి, జ్యోతిరాజ్, జ్యోతిరాజ్,పద్మ,జ్యోతి,రషీద్,చిరు,రాజు,ఆకాష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# గద్దే విజయ్ నేత ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకల పంపిణీ

## ప్రజల శ్రేయస్సు కోరే సామాజిక సేవకుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బి.యన్.రెడ్డి నగర్ టిడిపి పార్టీ అధ్యక్షుడు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలను పురస్కరించుకొని బి.ఎన్.రెడ్డి డివిజన్ క్రిస్టియన్ సోదరీమణులకు100 మందికి గోడ గడియారాలను కేక్ స్వీట్స్ ను, కానుకలు పంపిణీ చేశారు. ఈ క్రిస్మస్ సంబరాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య అతిథులుగా తెలుగుదేశం అధికార ప్రతినిధి మాజీ తెలంగాణ అధ్యక్షులు సభ్యులు నరసింహ, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు, అశోక్ గౌడ్, ఎల్బీనగర్ అధ్యక్షులు ,ఎస్పి కృష్ణ ప్రసాద్, దేవినేని చక్రి, మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి వెంకటగాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవర్చుకో వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలన్నారు.. తెలుగుదేశం పార్టీ సర్వమత సమ్మేళనాలకు ప్రతీక అని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుండి అన్ని మతాలకు ప్రాధాన్యత నిధిస్తూ అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించే . ఈ కార్యక్రమంలో , పాస్టర్ లు జోనాథన్, ,కశ్యప్ ,సుబ్బారావు, దొరై, భాగ్యలక్ష్మి, బాలాజీ , ఆంజనేయులు గారురాజు, భాను, వంశీ, సాయి, అశోక్, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి ఏకలవ్య విగ్రహా ఆవిష్కరణలో పాల్గొనాలంటూ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల31వ తేదిన ప్రతిష్టించే ఏకలవ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలంటూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కాను కాంగ్రెస్ పార్టీకి చెందిన కురకుల కృష్ణ,బుద్ధా సత్యనారాయణ,రఘు శ్రీనివాస్,రాము,భాస్కర్‌లుకల్సి ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి సీతక్కానుకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## ప్రజల మన్ననలు పొందాలి : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించెందుకు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టే విధంగా అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సూచించారు. ఆదివారం మల్లంపేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు ఉప్పరి బాలక్రిష్ణ జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ రావ్ థాక్రేని కలిసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టి అగ్ర నాయకులు అందరినీ సమన్వయ పరిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మాణిక్ రావ్ థాక్రేని ఆదివారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ చైర్మన్ హర్కర వేణుగోపాల్ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాణిక్ రావ్ థాక్రేని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా కలిసి ఘన సన్మానం చేసారు.



# ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సత్కరించిన గుల్మొహార్ కాలనీ సభ్యులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని గుల్మొహార్ పార్క్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆదివారం గుల్మొహార్ పార్క్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ అభినందన సభలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఎమ్మెల్యే గాంధీని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు అభిమానులు శాలవలతో సత్కరించి,పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని, నా పై చూపిన ఆధారభిమానంలకు ధన్యుడినని, అన్ని కాలనీలను సమగ్ర అభివృాఎద్ధి కి కృాఎషి చేస్తానని, నా మీద



విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృాఎదయపూర్వక ధన్యవాదాలు. నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి ,కేటీఆర్ కి, మన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరే టర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమ కారులకు, కార్యకర్తలకు అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియచేస్తున్నాను గాంధీ గారు తెలియచేసారు. మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామస్వామి యాదవ్, మోహన్ గౌడ్ , గ్రంథలాయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ ,బీఆర్ఎస్ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ , శ్రీనివాస రాజు , చింత కింది రవీందర్ గౌడ్, పద్మారావు , మల్లేష్ యాదవ్ ,శ్రీనివాస్ మరియు భేరి రాంచందర్ యాదవ్ గులమోహర్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం, జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, మోహన్ రావు వైస్ ప్రెసిడెంట్, రఘురాం వైస్ ప్రెసిడెంట్, ప్రభాకర్ చారీ వైస్ ప్రెసిడెంట్, కిషోర్ బాబు ట్రెజరర్ , విక్టోరియా రాణి జాయింట్ సెక్రెటరీ, వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ, శేషన్ అడ్వైజర్, సమీర్ పటేల్ కమిటీ మెంబర్, షేక్ రాజా అడ్వైజర్, పెంటోజి జాయింట్ సెక్రటరీ, పద్మ ,లక్ష్మి, అరుణ, నివేదిత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

## - డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ప్రేమ, శాంతి, కరుణ బోధించిన ప్రభువు దీవెనలు అందరిపై ఉండాలని కోరుతూ క్రైస్తవ సోదర సదరిమనులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు.

# కంటోన్మెంట్ పలుచోట్ల క్రిస్మస్ వేడుకలు

## ఎమ్మెల్యే లాస్యనందిత





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గంలోని అన్ని చర్చుల్లోనూ క్రిస్మస్ సందడి నెలకొంది. వార్డు 8 మరియు వార్డు 3లో పలుచోట్ల నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే లాస్యనందిత పాల్గొన్నారు. హోలీ ట్రినిటీ చర్చుతో పాటు ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్స్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరమణులందరికీ ఎమ్మెల్యే లాస్యనందిత క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకురాలు నివేదితతో పాటు పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

## జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్రిస్మస్ పండుగను జిల్లా ప్రజలందరు సుఖ, శాంతులతో,ఆనందోత్సవాలమధ్య ఘనంగా జరుపుకుని,యేసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి జారీ చేసిన పత్రిక ప్రకట నలో క్రిస్మస్ పండుగ సందేశాన్ని తెలియజేశారు. సోమవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు, సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు, యేసు క్రీస్తు జన్మ దినం సందర్భంగా క్రైస్తవులు జరుపు కునే పండుగయే క్రిస్మస్అని, ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావిస్తారని ఆయన చెప్పారు. క్రీస్టు కరుణా మయుడుగా, దయామ యుడుగా ఆయన అందరి ఆరాధనలు అందుకుంటున్నారని, సాటి మనుషులపట్ల ప్రేమ, నిస్సహా యులపట్ల కరుణ, శత్రువులపట్ల క్షమ,ఆకాశమంతటి సహనం, అవధు లులేని త్యాగం, శాంతియుత సహజీ వనం,శత్రువులపట్లసైతం క్షమాగు ణం కలిగి ఉండడమే ఆయన తెలి పారు. యేసుక్రీస్తు అందరికి ఇలాంటి గుణాన్ని ప్రభోదించారని,దీన్ని అందరు అనుసరించా లని,క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికి ప్రత్యేక ంగా క్రిస్మస్ పండుగ వేడుకల శుభకా ంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# చాదర్ ఘాట్ పోలీసుల అలసత్వం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఓ పేద కుటుంబం 20 రోజులుగా కొడుకు ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్ కు తిరగని రోజు లేదు. చివరకు ఆసుపత్రిలో 20 రోజుల క్రితమే మృాఎతి చెందండంటూ తెలుసుకొని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 18 రోజులుగా తమ కొడుకు అనాధ శవం గా ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ లో ఉన్నాడంటు కన్నీటి పర్యం మయ్యారు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6వ తేదీ అర్ధరాత్రి గుర్తు తెలియని కారు ఢీకొట్టడం తో రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ఉద్యోగి శ్రవణ్ కుమార్ (23) అనే యువకుడు తీవ్ర గాయాలు. చాదర్ ఘాట్ పోలీసులు తీవ్ర గాయాలపాలైన యువకుడిని ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. రెండు రోజులపాటు చికిత్స పొందుతూ మృాఎతి చెందాడు. కొడుకు ఆచూకీ కోసం ఈ నెల 11 న చాదర్ ఘాట్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఆసమయంలో సైతం ప్రమాదం గురించి పోలీసులు బయటకు చెప్పక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రమాదం గురించి మృాఎతుడి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చివరకు శ్రవణ్ కుటుంబ సభ్యులు ఆసుపత్రి మార్చురీ లో గుర్తించి అప్పుడు పోలీసులకు సమాచారమందించారు. స్పందించిన పోలీసులు మృాఎతి చెందాడని అని నిర్లక్ష్యంగా బాధితులకు సమాధానం చెప్పారు. రోడ్డు ప్రమాదం గురించి పోలీసులు దాచి పెట్టడం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. న్యాయం కోసం మృాఎతదేహం తో చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టనున్నారు. ప్రమాదం జరిగి 20 రోజుల జరిగిన సీసీ ఫుటేజ్ ఆధారంగా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించక పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనిపించకుండా పోయిన కొడుకు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి చికిత్స పొందుతూ మృాఎతి చెందిన విషయాన్ని పోలీసులు సమాచారం ఇవ్వలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.







# జియాగూడలోని శ్రీ రంగనాథుడి దేవాలయానికి రెండో రోజుకూడ భారీగా తరలివచ్చిన భక్తులు

## విద్యుత్ దీపాలతో ధగధగ మెరుస్తున్న దేవాలయ ప్రాంగణం

## విభిన్న పూల ఆలంకరణతో దేదీవ్యమానంగా ఆలయ గర్భ గుడి ప్రాంగణం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నారాయణ....నారాయణ...... ఓం నమో భగవతే వాసుదేవాయ......ఓం నమో నారాయణ.... జై శ్రీమన్నారాయణ.....అనే భక్తుల నామస్మరణతో జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ రంగనాథస్వామి ఆలయ పరిసర ప్రాంతాలు శనివారం రేకువ జామునుంచేగాక,ఆదివారం రెండో రోజుకూడ పలు ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రంకూడ ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ ఆలయ ఫౌండర్ ట్రస్టీ శృంగారం తిరువెంగళాచార్యులు, అర్చకులు శేష మహరాజ్‌లు తెలిపారు.

**ఆహా! ఏమి ఆలంకరణ......**ప్రతి ఏటా శ్రీ రంగనాథుడి ఆలయం కేవలం వైకుంఠ ఏకాదశి రోజునే విభిన్న, పలు రకాల దే,విదేశీ పూలతో అత్యంత ఆలంకరణతో చూడముచ్చటగా ముస్తాబు అవుతుంది. ఆలయ ప్రాంగణంలో విభిన్నతరహాలో ఎంతో సుందరంగా తీర్చిదిద్దిన అలంకరణ "నభూతో నభవిష్యత్తు" అనే చందంగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆహా ! ఇది రంగనాథుడి దేవాలయమేనా ! అనే భావన భక్తుల్లో కలిగింది. సాక్షాత్తూ వైకుంఠ లోకంలో శ్రీ మన్నారాయణుడును కళ్లారా తిలకించిన గొప్ప అనుభూతి భక్తుల్లో ఏర్పడింది. కనివిని ఏరుగనిరీతిలో అత్యంత భారీ అలంకరణతో రూపుదిద్దిన ఈ ఆలయం లోపల సకల దేవతలు, మూల విరాట్, గరుడవాహన, క్షీర సాగరంలో సేదతీరుతున్న శ్రీ మహా విష్ణువు అలంకరణ వర్ణించరానిది.

**అద్భుతం.... డిజిటల్ విద్యుత్ ఆలంకరణ.....**వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని రంగనాథ దేవాలయం ప్రాంగణంనుంచి పురానాపూల్ చౌరస్తా ప్రధాన రోడ్డువరకు విభిన్న తరహాలో ఎంతో సుందరంగా ప్రతిష్టించిన డిజిటల్ లైటింగ్ స్వాగతవేదికలు భక్తులను ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఆలంకరణ కేవలం ప్రముఖ దేవాలయాల్లోనే ఉంటుంది, ఆలాంటి ఆలంకరణ మురికివాడలకు నిలయంగానున్న జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీ రంగనాథుడి దేవాలయంవద్ద కనిపించడంతో భక్తులు ఎంతో ఆశ్చర్యంలో మునిగిపోయారు.





# తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న సంపదను కె.సి.ఆర్.కుటుంబం నుంచి వసూలు చేయాలి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్‌: తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంఅం టూ రాష్ట్ర ప్రజలను నిండా మోసగించి, రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేవలం మాజీ సి.ఎం. కె.సి.ఆర్.కే దక్కిందని,దేశంలోని ఏ రాష్ట్రాలుకూడ ఇంత భారీ అప్పుల్లోలేదని ,కె.సి.ఆర్.కుటుంబ కేవలం అభివృద్ధి,సంక్షేమ పథకాల పేరిట తెలంగాణ సంపదను విచ్చలవిడిగా దోచుకుని,రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టివేసినందున, ఈ అప్పు డబ్బులను కె.సి.ఆర్. కుటుంబంనుంచి వసూలు చేయాలని ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి డిమాండ్ చేశారు. ఆదివారం విజయనగర్‌కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వరూపారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఉన్న సంపదను దోచుకునేందుకే కె.సి.ఆర్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పేరును తెరపైకి తీసుకువచ్చి,ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం నిరుద్యోగ యువకులను,తెలంగాణ ఉద్యోగులను రెచ్చగొట్టి రాష్ట్ర సాధనవైపుకు తీసుకువ చ్చారన్నారని ఆమె చెప్పారు. ఎంతో మంది యువకుల బలిదానాలవల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కె.సి.ఆర్. తన సొంత జాగీరుగా,నియంతగా పాలనను చేపట్టి,తెలంగాణ ఉధ్యమంలో నమ్మినబంటువులందరిని నిండా మోసగించి,వారిని అడ్రస్ లేకుండా చేసిన ఘనతకూడ కె.సి.ఆర్.కే చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతున్నట్లు ప్రగల్భాలు పలుకుతూ చివరికి రాష్ట్రాన్ని సుమారు ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ముంచేత్తారని,కె.సి.ఆర్.కుటుంబంది కేవలం కమీషన్లు దండుకోవడం,ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం,తాను చేసిన పాపాల్లో ప్రభుత్వ ఉన్నతాధికారులను ,ప్రజాప్రతినిధులను,రాష్ట్ర మంత్రులను భాగస్వామ్యంచేసి,తన చేతికి ఏలాంటి మట్టి అంటకుండ చేతులుదులుపుకోవడంలో కె.సి.ఆర్.కే చెందుతుందన్నారు. సి.ఎం. కార్యాలయంలో మాజీ సి.ఎం. కె.సి.ఆర్. చేసిన పాపాలన్ని సి.ఎం.ఓ.లో విధులు నిర్వహించిన స్మితా సబర్వాల్‌కు తెలుసని,దొంగ జి.ఓ.లు,ప్రజా ధనం దుర్వినియోగం చేయడంలోకూడ ఆమె పాత్ర ఎంతో ఉందని,రాష్ట్రాన్ని అప్పులపాలు అవుతుంటే,స్మితా సబర్వాల్ ఏందుకు మౌనం వహించినట్లు అని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏట్టి పరిస్థితుల్లోను రాష్ట్రాన్ని అప్పులమయంగా, అవినీతి,లంచగొండి మయంగా,స్కామ్‌లమయంగా,భూ కబ్జాలమయంగా,నాసిరకం పనులమయంగా మార్చివేసిన కె.సి.ఆర్.కుటుంబంలోగల ఐదుగురికి సంబంధించిన ఆస్తులు,బినామీ ఆస్తులను స్వాధీనం చేసుకుని,రాష్ట్ర ఖజానాలో జమ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె.సి.ఆర్. కుటుంబం చేసిన మహా పాపానికి వారికి ఉరి శిక్షయే సరియైందని,ఈ కుటుంబాన్ని వదిలేస్తే,తెలంగాణ రాష్ట్రాన్ని మరింత దోచుకుని విలాసవంతమైన రాజభోగాలను అనుభవిస్తారని,ఇప్పటికే రాష్ట్రాన్ని కె.సి.ఆర్.కుటుంబం,మాజీ మంత్రులు,ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్. నేతలు రాష్ట్ర ప్రజలను పీడించి,పీక్కునితిన్నారని ఆమె ఏద్దేవా చేశారు. దేశ చరిత్రలోనే కేవలం 10 జిల్లాల రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచుకుని,దేశంలోని ఏ రాష్ట్రంలో జరుగని దోపిడి కేవలం తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని,ఇంతటి మహా పాపానికి పాల్పడిన కె.సి.ఆర్.కుటుంబంను రాష్ట్ర ప్రజలు ఏమాత్రం క్షమించవద్దని ఆమె కోరారు.

# నకిలీ జాబ్స్ పేరిట మోసగిస్తున్న కాల్ సెంటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా ప్రాంతానికి చెందిన విజయ్ ఎకాంత్ (34) అమాయకులకు ఏయిర్ పోర్టులో ఉద్యోగ అవకాశం కల్పిస్తానంటూ, వారిని నిండా నమ్మించి,మోసగించిన ఓ నిందితుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,అతనివద్దనుంచి ఆరు ల్యాప్‌టాప్లు,23 మొబైల్ ఫోన్లు,8 చెక్ బుక్కులు,ఆరు బ్యాంకు కార్డులు,80 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ సిటీ క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. నాంపల్లికి చెందిన ఓ బాధితుడు ఏయిర్ పోర్టులో ఉద్యోగం ఉందంటూ,ఈ ఉద్యోగానికి రిజిస్ట్రేషన్ ఫీజు,ఆక్కౌంట్ ఓపెన్ ఫీజు,యూనిఫామ్ ఫీజుఅంటూ రూ.2,20,327 డబ్బులను నిందితుడికి బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. తీరా చూస్తే,బాధితుడికి ఏయిర్ పోర్టునుంచి ఏలాంటి కాల్ లేటర్ రాకపోవడంతో,బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినట్లు,కేసు నమోదు చేసుకుని,ఉద్యోగం పేరిట మోసగించిన నిందితుడని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో సైడర్ క్రైమ్ డి.సి.పి. డి. కవిత పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. ఆర్.జి.శివమారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్‌రావు టీమ్‌తోపాటు ఎస్.ఐ.కె.సతీష్‌రెడ్డి,కానిస్టేబుల్ సిహెచ్.సునీల్,బి. భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే మహేంద్ర వాహనాలను అమ్ముతామంటూ మోసగించిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ డి.డి.పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మహేంద్ర మహేంద్ర వాహనాలను తక్కువ ధరకే అమ్ముతామంటూ, పలువురు అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని,విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డి.డి. జాయింట్ కమీషనర్ తెలిపారు. రాజమండ్రికి చెందిన తడి నవీన్‌కుమార్ (45),కంచర్ల మధు(41),రాజమండ్రిలోని ద్వారకా తిరుమల ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ దుర్గా ప్రసాద్ (55)లు విలాసవ ంతమైన జీవితాన్ని గడిపేందుకు మహేంద్ర మహేంద్ర అనే వాహనాల కంపెనీ వారితో సత్సంబంధాలు పెంచుకుని,అమాయకులకు తక్కువ ధరకే మహేంద్ర కంపెనీ వాహనాలను సమకూర్చేందుకు నకిలీ కొటేషన్లు సృష్టించి,బాధితుడికినుంచి వాహనం కొనుగోలుకోసం కావల్సిన డబ్బులను నిందితుల బ్యాంకు ఖాతాలోకి మార్చుకుని నిండా మోసగించడం జరిగిందని జాయింట్ కమీషనర్ తెలిపారు. డబ్బులు చెల్లించినప్పటికి,వాహనం సమకూర్చకపోవడంతో,ఒక్కసారిగా తాను మోసపోయినట్లు గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వీకరించిన అనంతరం తమ పోలీసులు నిందితులను చాక చక్యంగా పట్టుకుని,అరెస్టు చేయడం జరిగిందని జాయింట్ కమీషనర్ తెలిపారు. ఈ దాడి కేసును డి. సి.పి. డి. కవిత పర్యవేక్షణలో ఏ.సి.పి.శివ మారుతి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ పి. ప్రమోద్‌కుమార్,ఎస్.ఐ.లు వెంకటాద్రి,హెచ్.సి.హనుమంత్ ప్రసాద్,ప్రభు, రాములు పాల్గొన్నారు. ఈ కేసును సత్వరమే ఛేధించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన బృందానికి జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ ప్రత్యేకంగా వారిని అభినందించి రివార్డును అందజేశారు.